

# స్వగతమ్

చిట్టూరెడ్డి సూర్యకుమారి

రాత్రి పది గంటలయింది....బడ్డీ అంగళ్ళు ఒక్కొక్కటే మూత పడుతున్నాయి.

నా అంగడి కూడ మూసి వేయవలసిందే కాని క్రొత్తగా విడుదలయైన కొమ్మూరి వారి డిటెక్టివ్ నవల చదువుతూ వుండి పోయాను. బీడీకో, సిగరెట్టుకో ఎవరో ఒకరు వస్తూనే వున్నారు. రోడ్డు మీద జనం పలుచనయ్యారు. రెండో ఆట సినిమా మొదలు పెట్టి ఉంటారు. మిఠాయి బండి తిరిగి వచ్చేస్తూ వుంది. ప్రతి రోజూ నాలుగు గంటలకే బయలుదేరి సినిమా హాలు ముందుకు చేరుకొంటుంది.

లావుపాటి అక్కమ్మ బడ్డీ మీదనుంచి దిగి దగ్గరకు ఒప్పజెప్పి వచ్చేస్తూ వుంది. లావుగా వున్నా మాటలతోనే బేరగాళ్ళను చేరదీస్తుంది. ప్రతి సాయంత్రము బడ్డీ ప్రక్కనే పొయ్యి వెలిగించి, మసాలా [illegible] ఏ [illegible]డినో పిలిచి [illegible] రాజా [illegible]

సులభంగా ఇరవై రూపాయిల బేరం చేస్తుంది. నా భార్యకూడ వుంది. ఉత్త సిగ్గు మనిషి. డిటెక్టివ్‌లు చదవటం మరిగింది.

ఓ యబ్బో! నాగరత్నం వస్తోందే! పూల తట్ట వుంది ఈ రోజు చంకలో. ఏ రోజు ఏ వ్యాపారం చేస్తుందో అంతు బట్టదు. కాకిలా వున్నా ఏం వయ్యారం పడుతుంది ఈ ఆడది! 'కూటికొరకు కోటి విద్యలు'—ఊరికే అనలేదు పెద్దలు.

మొదటిలో ఏడేళ్ళ అమ్మాయిని చంక క్కొంటాము." అని చెప్పి ఆమె కట్టిన చీర చిరిగి వుండగా చీరలు యిచ్చి పంపింది కలెక్టరు భార్య.

'అమ్మా! కలెక్టరమ్మ చీరలు యిచ్చిందంటూ' తక్కువ ఆఫీసర్ల భార్యల దగ్గర కూడా వసూళ్లు చేసింది.

'ఉత్తరం ఏమైనా వచ్చిందా?' అని వోయి వస్తూనే వుంది. అప్పటికి తన తట్టలో వున్న పూలు, పండ్లు చల్ల చల్లగ అమ్మేస్తూ వుంది.

---

ఆకలి బాధతో అలమటించినా ఆశయాలతో మనుగడ సాగించాలను కొనే వారి జీవిత కధకు అంత మేమిటి?!

ప్రతి మనిషికీ ఓ ప్రత్యేకమైన కధవుండితీరుతుందిప్రపంచంలో!

---

వేసుకు తిరిగింది ఆఫీసర్ల యిండ్లకు. "నా భర్త రిజర్వు పోలీసు. ఫలానా ఊర్లో ఉన్నాడు. రెండు నెలలుగా డబ్బు లేదు. ఉత్తరమూ లేదు. పస్తులుంటున్నాము నేను, నాబిడ్డలు." అంటూ గొంతు పైకి లేవనట్లే అన్నము తిని ఎన్నో రోజులైనట్లు మాట్లాడసాగింది.

దయ కలవాళ్లు వారికి తోచిన సహాయం చేశారు చివరికి ఒక రోజు కలెక్టరు భార్యనూ దర్శించింది.

"నీ భర్త ఏమయ్యాడో వ్రాసి కను

ఈ మధ్య ఒంటికి బాగా రక్తం వచ్చినట్లుంది. బుట్ట చంకన బెట్టి మండీల దగ్గరికి వెళ్ళి పండ్ల బేరం చేసినట్లే ఆ మండీ ఈ మండీ తిరుగుతూ మాట్లాడుతూనే కడుపు నిండుగా మెక్కేస్తుంది.

'ఒక్కతే కదా' అని రాముడి తల్లి ముందు గది ఒకటి అద్దెకిచ్చింది నాలుగు రూపాయలకు.

"బాడుగ ఏదే రత్నా?" అంటే—

"ఇస్తాలే! కూటికే లేదు నా దగ్గర...." అనటం మొదలెట్టింది.

"పూలమ్ముతున్నావు. పండ్లమ్ముతున్నావు. ముక్కాల చీరలు కడుతున్నావు. సినిమా కెళ్తున్నావు. నీ దగ్గర డబ్బు లేదంటే నేను నమ్ముతానా!?" అని విల దీసినా లొంగిరాలేదు. రాముడికి చెప్పు కొంది తల్లి "దాని పెట్టె గుడ్డలు బయటకి పారేయ్." అని చెప్పిన వాడు ఒక్క రోజు నిజంగా అలాగే చేశాడు.

"ఏరా! వెధవా! నన్ను పిలిచావు. నేను రాలేదనేనా నా పెట్టె బయటకి వేశావు" అంటూ గయ్‌మని లేచింది.

రాముడి భార్య పుట్టింటికి వెళ్ళి కూర్చుంది. అన్నెము పున్నెము ఎరుగని రాముడు. "అయ్యో! అయ్యో! దొంగ! ఏం నాటకమాడుతున్నావే!?" అంటూ నెత్తి నోరు కొట్టుకున్నాడు.

కాని వాడి మాట నమ్మే దెవ్వరు! చిత్రాంగి కాలం నుంచి యిలా ఎంత మంది నోరు కొట్టుకుంటున్నారో కదా! కథ దాటి పోయింది.


భూషమ్మ సన్నని ఆకారం నీడలా కనిపించింది. దూరం నుంచి ఖాళీ అయిన అన్నం తట్ట నెత్తిన వుంచుకొని తిరిగి వస్తూవుంది. హోటళ్లలో ఎంగిలి ఆకుల అన్నమంతా ఒక దగ్గర చేర్చి, 'మిక్చరు భోజనం' ఇరవై, ముప్పయ్ పైసలకు సత్రం దగ్గర చేరిన బిక్షగాళ్ళకు అమ్ముతుంది.

ఇంత ప్రొద్దుదాకా వుందేం యిది ఈ రోజు? చుట్టము పక్కమూకాదు, ఇరుగు పొరుగు కాని ఓ గ్రుడ్డి ముసలివాణ్ణి వెంట బెట్టుకొని బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, తిరగ వలసిన స్థలములన్నీ తిరిగి తిరిగి, వచ్చిన డబ్బులో తన భాగం తీసుకొని, గ్రుడ్డివాణ్ని గుడిసెలో వదలి, తన గుడిసెకు చేరుకుంటుంది. కుంటి ముసిల్ది. మరో ఊళ్లో సేద్యం చేసుకొంటూన్న కొడుకు కూతుళ్ళు వచ్చి ముసలిది కూడ వేసిన డబ్బు పట్టుకుపోతూ వుంటారు.

కుంటి ముసలి వెనుకనే, కర్ర టకటక లాడించుకొంటూ వస్తున్నాడు దిగంబరి తాత. రాముల వారి గుడి దగ్గర నుంచే కాబోలు. వాడి దిగంబరత్వం చూడలేక చొక్కాలు, కోట్లు, పంచలు దానం చేసిన వాళ్లూ వున్నారు. ఇచ్చినవి యిచ్చినట్లే మాయం చేస్తూ వుంటాడు. అంటే గిట్టిన ధరకు అమ్మేస్తూ వుంటాడు. ఎండకూ, వానకూ అలవాటు పడింది వాడి శరీరం. పుట్ట గోచితోనే జీవితం గడిపేస్తూ వున్నాడు.

పదకొండు గంటలు కొట్టింది ఎక్కడో! నోరంతా తెరిచి ఆవలింతను బయటకు గెంటి చెక్క తలుపును క్రిందికి దించి, తాళం పెట్టి రోడ్డెక్కాను.

దాదాపు నిర్మానుష్యంగా వున్న రోడ్డు మీద అయిదారుగురు పిల్లలు పరుగెత్తుతూ




నడుస్తూ, అరుచుకొంటూ వస్తున్నారు. వాళ్ళ మధ్య మూడేళ్ళ కుర్రాడు వున్నాడు. అల్లంత దూరంలోనే వాళ్ళను గుర్తు పట్టాను. వాళ్ళు రంగయ్య తాత మనవళ్లు. చిన్నాడు రాము. దగ్గరకు వస్తూనే నన్ను చూచి, "మామా! అంగడి మూత పడిందా!!" అంటూ పలుకరించాడు. వాణ్ణి ఎత్తుకొని నడువ సాగాను. వాడి చిన్న జేబులోని పైసలు శబ్దం చేశాయి. తక్కిన పిల్లలు నా ప్రక్కగా నడువసాగారు. వాళ్ళంతా పదేళ్ళ లోపు వాళ్ళు నిద్ర కళ్లతోనే నడుస్తున్నారు. చెడ్డీ వున్నవాడికి చొక్కాలేదు. ప్రతి వారి చేతిలో పొట్లాలు వున్నాయి దేవుని ప్రసాదం.

"ఇంతసేపు వున్నావేంరా రామూ?" అన్నాను.

"అయ్యవారు పంపలేదు మామా!" ముద్దుగా చెప్పాడు.

అందరిలో రాము ముద్దుగా వుండి ప్రత్యేకంగా మెత్తని కుందేలు పిల్లలాగా వుంటాడు. నల్లనల్లని గుండ్రని కళ్ళు. పొట్టి ముక్కు, చిన్నని తెల్లని పాలవంటి పళ్ళు. స్వేచ్ఛా జీవి. తింటానికి మిఠాయి లేకపోయినా స్వేచ్ఛ కావాలి వాడికి. అదే నన్ను ఎక్కువ ఆకర్షించింది వాడిలో. మా పక్క యిల్లే వాడిది.

భార్యను, పిల్లలను పోషించలేక ఊరు వదలి వెళ్ళిపోయాడు రాము తండ్రి.

రంగయ్య కూతుర్ని చేరదీసి కలిగిన దానితోనే పోషించాడు. ఊరు వదిలిన రంగయ్య అల్లుడు హైదరాబాదు అవతల వున్న సిమెంటు ఫ్యాక్టరీలో చేరి, తిండికి

సంపాదించుకున్నట్టే సంసారానికి మరో భార్యను కూడ చేసుకొన్నాడు.

"ఇక్కడి వాళ్ళను పూర్తిగా మర్చి పోలేదు; అని చెప్పినట్టుగా నెలకు ఇరవై. ముప్పయ్ పంపిస్తూ వున్నాడు.

ఆ పంపే దానికి కూడ ఒకొక్కసారి నాగాలు వుంటాయి. రూపాయికి విలువ తగ్గిన ఈ రోజుల్లో ఇరవై ముప్పయ్ ఏ వారికి వస్తాయి?

నడుము విరగ గొట్టుకొని పూలమాల లను కట్టినా రోజుకు అరవై. డెబ్బయ్. పైసలు వచ్చేసరికి గగనమై పోతూ వుంది రాము తల్లికి.

ఎలాగో జీవితాన్ని సాగిస్తూ వుండగా. రంగయ్యకి పై లోకం నుంచి పిలుపు టెలిగ్రాంలా వచ్చింది. పోయేటప్పుడు అయినా వాళ్ళను చుట్టూ వుంచుకొని. "ఏరా బాబులు! మీకు నేనేమీ యిచ్చి పోవటంలేదు. నాజీవితమంతా ఆస్వాముల వారి గుడి దగ్గరే గడచిపోయింది. మీకూ ఆ స్వామే దిక్కు!" అంటూ ప్రాణాలు వదిలాడు రంగయ్య తాత.

ఆ రోజునుంచి పిల్లలు ప్రొద్దునే లేచి. అమ్మ యిచ్చిన గంజి త్రాగి. గుడికి పోయి రౌతారు. రంగయ్యతాత స్వాముల వారి గుడి దగ్గర పూజారి చెప్పిన పనులల్లా చేస్తూ వుండేవాడు. ఈ పిల్లలు కూడ చుట్టూ పీళ్ళు చల్లి. శుభ్రం చేసి అక్కడే వుంటారు. అయ్యవారిచ్చే ప్రసాదం. భక్తుల దగ్గర దొరికే కొబ్బరి ముక్కలే వారి భోజనం.

మిగిలిపోయిన ప్రసాదం తెచ్చి అమ్మ కిస్తూ వుంటారు. ఓ పౌర్ణమినాడు వచ్చిన రంగయ్య అల్లుడుపిల్లల్ని బడిలో వేశాడు ఉన్న వారం రోజులు పండుగ చేసుకొన్న టున్నారు. ఆ తర్వాత మామూలేను .. పక్కింటి మామలాగే వుంటాడు నాన్న. ఎనలేని గౌరవం నాన్న మీద పెంచు కొన్నాడు రాము. వదిలి వెళ్ళిపోయిన తండ్రిమీద ఎంతో గౌరవం. ప్రేమ.

తల్లి చంక దిగిన రాము నడక మాటలు నేర్చాడు. గుడికి పోయే వంతు వచ్చింది వాడికి బుజ్జిగా వున్న రాముని చూస్తే అందరికీ ముద్దే!

ప్రొడ్యూసర్ ——————————————

● పెట్టుబడీ దారి

(ప్రతి షాట్ తొలి దశలోనే ఓకే కావాలని వినాయకుణ్ణి ప్రార్థించే దైవ భక్తుడు (ఈ భక్తి దర్శకుని పాలిటి యమపాశం)

ప్రసాదమే కాక పూజారి మధ్య-మధ్య వాడికి మిఠాయి కొని యిచ్చి, వచ్చే టప్పుడు జేబులో డబ్బులుంచుతాడు. అక్కడ వాడు ఆడకూడదు; అల్లరి చెయ్య కూడదు. అయ్యవారి చెప్పు చేతల్లో వుండాలి. అది వాడికి నచ్చదు. స్వేచ్ఛగా ఇంటి పరిసరాల్లో ఆడుకొంటూ, అందరినీ పలకరించుకొంటూ తిరగటం వాడి కిష్టం.

గుడికి పొమ్మంటే ఏడుస్తాడు.... ''నాన్నకు చెప్పతానం''టూ అన్నలను బెదిరించాలని చూస్తాడు. కేవలం తిండి కోసం వెళ్ళటం వాడికే మాత్రం యిష్టం లేదు. జాలిగా వాడివైపు చూడడం వాడు సహించడు. ఒక వ్యక్తిగా గుర్తించి పలుకరించడం వాడి కిష్టం.

ఒక్క మాట పడడు. ఆ చిన్నారి ముఖంలో పౌరుషం కొట్టవచ్చినట్లు కని పిస్తూ వుంటుంది.

వీడు వారి వెంట వుంటేనే వారికి లాభం. ఏడుస్తున్నా, అరుస్తున్నా లాక్కొని పోతారు రోడ్లో.

''వాడి కిష్టం లేదు. ఎందుకురా బల వంతం?'' అంటే —

''ఇక్కడ వుంటే కడుపెలా నిండు తుంది? మా అమ్మ అన్నం వండదు మరి!'' పదేళ్ళ శ్రీను జవాబు.

నేను మూగవాడినే అయ్యాను. ఒక్క రోజు పెట్టగలనేమో! మరో రోజు!!

మరి రాము బాధను అర్థం చేసుకొనే దెవ్వరు? ప్రతి రోజు గుడి మూసే వరకు అక్కడే వుండి పదకొండు గంటలకు తిరిగి వస్తారు.

రాము వచ్చేటప్పుడు దారిలో అందరినీ పలుకరించుకొంటూ, యిలు అంత దూరంలో వుండగానే కేకలు పెట్టుకొంటూ వస్తాడు. జేబులోని పైసలు యిస్తూ, ''దాచు.'' అంటాడు తల్లితో.

ఈ రాము కథ ఎవ్వరికి చెప్పను? పేరు లేని ఈ కథను ఎవ్వరు వింటారు?

అందుకే నాలోనే వుంచేసు కొన్నాను. ●

## డైరెక్టర్

● ఖర్చు దారీ

(రోజుకు కనీసం వెయ్యి గజాల ఫిలిం పాడావందే తన ప్రతిభ తెరమీద కెక్కదనుకొనే శ్రమజీవి. ఈ శ్రమవల్ల నిర్మాతకు అప్పుడప్పుడు బ్లడ్ ప్రజర్ రావచ్చు.)